Digital, tmedia.net.in

టీ-మీడియా

నిజం మా లక్ష్యం... ప్రజలే మా శక్తి...

TMEDIA 11వ వార్షికోత్సవం 2016 - 2026

మీ ఆదరణ... మా ప్రేరణ... ధన్యవాదాలు!

tmedia.net.in

సామాజికం.. ప్రజల పక్షం...

GSTIN: 36FDKPS1308P1ZX | Analytics ID: UA-194163459

Domain ID : DC7812B9B3101414BB98847D724E48B3A-IN

టీమీడియా మెయిన్ ఎడిషన్, గురువారం 17/07/2026

# రైతుల ప్రయోజనాలకు అధిక ప్రాధాన్యం

## ఏపీ ప్రభుత్వ తీరును కొనియాడిన కేటీఆర్



**టీ మీడియా,జూలై1 5,హైదరాబాద్ బ్యూరో :**
ఏపీ ప్రభుత్వ పనితీరును బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, తెలంగాణ మాజీ మంత్రి కేటీఆర్ కొనియాడారు. ఢిల్లీలో మీడియాతో ఆయన చిట్‌చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్‌నినో పరిస్థితుల్లోనూ నీటి సమస్య రాకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ఈ క్లిష్ట సమయంలోనూ పట్టిసీమ నుంచి నీటిని ఎత్తిపోస్తూ రైతుల ప్రయోజనాలకు అధిక ప్రాధాన్యం ఇస్తోందని కేటీఆర్? అన్నారు.నీటిపారుదల ప్రాజెక్టులను ఏపీ ప్రభుత్వం పూర్తి చేస్తోందని చెప్పారు. ఈ విషయంలో ఏపీ ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యత తెలంగాణ ప్రభుత్వం ఇవ్వట్లేదని కేటీఆర్? తెలిపారు. సముద్రంలోకి పోయే నీటి వినియోగానికి ఏపీ ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేస్తోందని కేటీఆర్ పేర్కొన్నారు.

**ఎన్‌డీఎస్ కాదు, ఎన్డీఏ ప్రభుత్వం:**
రాష్ట్రంలోని నీటిపారుదల ప్రాజెక్టులను పూర్తి చేస్తోందని కేటీఆర్ అభినందించారు. గతంలో పోలవరం డయాఫ్రమ్ వాల్ దెబ్బతింటే నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ – ఎన్‌డీఎస్ఏ పట్టించుకోలేదని, కానీ మేడిగడ్డ పిల్లర్ కుంగితే మాత్రం ఆ అంశంపై ప్రత్యేకంగా దృష్టి పెట్టిందన్నారు. మేడిగడ్డ బ్యారేజీపై నివేదిక ఇచ్చింది ఎన్‌డీఎస్ కాదని, ఎన్డీఏ ప్రభుత్వమని కేటీఆర్ విమర్శించారు.

# విద్యార్థులు భవిష్యత్తుకు నాదీ హామీ



- ⏭ విద్యా కిట్ అందించనున్నామని వెల్లడి
- ⏭ ప్రభుత్వ పాఠశాలపై ప్రత్యేకమైన దృష్టి
- ⏭ సీఎం రేవంత్ రెడ్డి

**టీ మీడియా,జూలై15, మహబూబ్‌నగర్ :**
గత ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేసిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మండిపడ్డారు. గతంలో ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు లేకపోవడం కారణంగానే విద్యార్థులు చేరలేదని, అధికశాతం మంది ప్రైవేటు స్కూళ్ల వైపు మళ్లారని అన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సర్కారు బడులపై ప్రత్యేక దృష్టిసారించామని, ఉపాధ్యాయుల సిబ్బంది సమస్యలు పరిష్కరించామని సీఎం తెలిపారు. వనపర్తి జిల్లా కొత్తకోటలో బాలికల హైస్కూల్?కు ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఆయన ప్రసంగించారు. తమ ప్రభుత్వం చేపట్టిన చర్యలతో ఫర్‌ఫార్మెన్స్ గ్రేడింగ్ ఇండెక్స్–2.0లో దేశంలోనే తెలంగాణ రాష్ట్రానికి 18 స్థానం వచ్చిందన్నారు. గత ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేసిందని ఆయన ఆరోపించారు. తాము అధికారంలోకి వచ్చాక పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కారించామన్నారు.
విద్యార్థులకు తెలంగాణ విద్యా కిట్ కింద 9 వస్తువులు అందించేందుకు నిర్ణయం తీసుకున్నామని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. రూ.1000 కోట్లతో 27,50,000 మంది విద్యార్థులకు ఆగస్టు 15వ తేదీలోపు ఈ కిట్?ను ఇవ్వనున్నట్లుగా వెల్లడించారు. ఒక్కో విద్యార్థి చదువు కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.1.8లక్షలు ఖర్చు చేస్తుందని వివరించారు. ఒకప్పుడు స్టడీటూర్?కు ఐఏఎస్?లు వెళ్లేవారని, ఈ ఏడాది టీచర్లను స్టడీటూర్?కు సింగపూర్, సౌత్ కొరియా లాంటి దేశాలకు పంపించామని తెలిపారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రాంతంతో తనకు ప్రత్యేక అనుబంధం ఉందన్నారు.
అంతకుముందు మహబూబ్‌నగర్ జిల్లా దివిటిపల్లిలో అమరరాజ సంస్థ చేపట్టిన 'సెల్ మాన్యుఫ్యాక్చరింగ్ ఫెసిలిటీ యూనిట్'ను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు.

# ప్రత్యేక సమగ్ర సవరణ గడువు పొడిగింపు!

**టి మీడియా, జూలై 15 ,హైదరాబాద్ బ్యూరో :**
తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియకు సంబంధించి కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో ఓటర్ల నమోదు, వెరిఫికేషన్ ప్రక్రియ గడువును పెంచాలంటూ వివిధ రాజకీయ పార్టీల నుంచి వచ్చిన విజ్ఞప్తులను పరిశీలించిన ఈసీ, తాజా షెడ్యూల్‌ను సవరించింది. మొదట ప్రకటించిన గడువును పొడిగిస్తూ, బూత్ స్థాయి అధికారుల ఇంటింటి సర్వే, ఫారాల సమర్పణ గడువును ఆగస్టు 3వ తేదీ వరకు పొడిగించారు. రాష్ట్రవ్యాప్తంగా, ముఖ్యంగా హైదరాబాద్ వంటి పట్టణ ప్రాంతాల్లో ఓటర్ల సవరణ ప్రక్రియ నెమ్మదిగా సాగుతోంది. కేవలం తక్కువ శాతం మాత్రమే వెరిఫికేషన్ పూర్తయిందని కాంగ్రెస్, బీఆర్ఎస్ వంటి ప్రధాన పార్టీలు ఎన్నికల ప్రధాన అధికారికి విజ్ఞప్తి చేశాయి. ఈ నేపథ్యంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ అవకాశం కల్పించేందుకు ఈసీ అదనపు సమయాన్ని కేటాయించింది.
సవరించిన షెడ్యూల్ వివరాలు:
ఇంటింటి సర్వే : ఆగస్టు 3, 2026




# ప్రగతి పథంలో దూసుకుపోవాలి



- ⏭ సుపరిపాలనలో అలసత్వం సహించం
- ⏭ సీఎం చంద్రబాబు

**టిమీడియా, జూలై 15, అమరావతి బ్యూరో :**
డేటా డ్రివెన్ గవర్నెన్స్‌తో అద్భుత ఫలితాలు సాధించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం సరికొత్త పాలనా విధానానికి శ్రీకారం చుట్టింది. నెలవారీ ఆర్థిక నివేదికల ద్వారా వృద్ధిని సమీక్షించుకుంటూ ప్రగతి పథంలో దూసుకుపోవాలని సీఎం చంద్రబాబు అధికారులకు స్పష్టం చేశారు. సుపరిపాలన అందించడంలో అలసత్వాన్ని సహించేది లేదని తేల్చిచెప్పారు. సంక్షేమం, అభివృద్ధిని సమతుల్యం చేస్తూ స్వర్ణాంధ్ర –2047 విజన్ దిశగా రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబెట్టేందుకు యంత్రాంగం కదలాలని పిలుపునిచ్చారు. సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన ఆర్టీజీఎస్ ఉన్నత స్థాయి సమీక్షలో మంత్రులు, కార్యదర్శులకు సీఎం పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు. దేశంలోనే తొలిసారిగా ప్రతి నెలా ఆర్థిక నివేదికల విడుదల ద్వారా కేవలం శాఖల పురోగతిని మాత్రమే కాకుండా అధికారులు, ఉద్యోగుల పని తీరును, వారి నైపుణ్యాలను కూడా సమీక్షించనున్నారు. 2019-2024 మధ్య కాలంలో చిన్నాభిన్నమైన వ్యవస్థలను దారిలోకి తెస్తూ గత రెండేళ్లుగా ఉమ్మడి కృషితో పెట్టుబడులకు ఏపీని గమ్యస్థానంగా మార్చామని సీఎం ప్రకటించారు.

**భూ వివాదాల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ**
ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించి వారికి తక్షణ ఉపశమనం కలిగించడమే ధ్యేయంగా పీజీఆర్ఎస్ పనిచేయాలని చంద్రబాబు స్పష్టం చేశారు. గత ప్రభుత్వ లోపాల వల్ల రెవెన్యూ శాఖలో అత్యధికంగా భూ వివాదాల అర్జీలు వచ్చాయని వీటి పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ చేపట్టామని తెలిపారు. ఇప్పటికే శెట్టిపల్లి, వట్టిచెరుకూరు, కంగుంది, గుటుపల్లి లాంటి సున్నితమైన ప్రాంతాల్లో భూ సమస్యలను విజయవంతంగా పరిష్కరించినట్లు చెప్పారు.



# సిజిఆర్ఎఫ్ సమావేశం వాయిదా

**టీ మీడియా ,జూలై 15, కూసుమంచి :** నేలకొండపల్లి మండలంలోని రాజేశ్వరిపురం సెక్షన్ లో నిర్వహించవలసిన విద్యుత్ వినియో గదారుల సమస్యల సత్వర పరిష్కార వేదిక (సి జి ఆర్ ఎఫ్) సమావేశం అనివార్య కారణాల వల్ల తాత్కాలికంగా నిలిపివేసినట్లు ఆ శాఖ తెలిపింది. తదుపరి సమావేశం ఎప్పుడు నిర్వహించే సమాచారం తెలియపరుస్తామని వారు తెలిపారు.కూసుమంచి సబ్ డివిజన్ పరిధిలోని కూసుమంచి, నేలకొండపల్లి, బచ్చోడు, పాలేరు, రాజేశ్వరిపురం, సెక్షన్ల పరిధిలోని విద్యుత్ వినియోగదారులు గమనించగలరని వారు కోరారు.

# పేదల కడుపు కొడుతున్న కేంద్ర ప్రభుత్వం: వ్యకాస



### ⏭ ఏఏవై 35 కిలోల బియ్యం కొనసాగించాలి

**టీ మీడియా,జూలై15,సింగరేణి(కారేపల్లి):** నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరుగుతున్న నేపథ్యంలో పేద ప్రజలకు అండగా నిలవాల్సిన కేంద్ర ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్)ను బలోపేతం చేయకుండా నిర్వీర్యం చేస్తోందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం (వ్యకాస) జిల్లా ఉపాధ్యక్షుడు కొండబోయిన నాగేశ్వరరావు విమర్శించారు.బుధవారం కారేపల్లిలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో చౌక ధర దుకాణాలను పరిశీలించి,రేషన్ లబ్ధిదారులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కొండబోయిన నాగేశ్వరరావు మాట్లాడుతూ,ఒకప్పుడు చౌక ధర దుకాణాల ద్వారా 14 రకాల నిత్యావసర వస్తువులను పంపిణీ చేయాల్సిన ప్రభుత్వం ప్రస్తుతం కేవలం బియ్యం పంపిణీకే పరిమితమైందని అన్నారు.అత్యంత పేద కుటుంబాలకు అంత్యోదయ అన్నపూర్ణ (ఏఏవై) రేషన్ కార్డుల ద్వారా అందిస్తున్న 35 కిలోల బియ్యాన్ని రద్దు చేసి,కుటుంబ సభ్యుల సంఖ్య ఆధారంగా ఒక్కొక్కరికి 7 కిలోల చొప్పున ఇవ్వడం పేదల కడుపు కొట్టడమేనని విమర్శించారు.ఏఏవై రేషన్ కార్డుదారులకు గతంలో మాదిరిగానే 35 కిలోల బియ్యం కొనసాగించాలని,చౌక ధర దుకాణాల ద్వారా 14 రకాల నిత్యావసర వస్తువులను సరఫరా చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ డిమాండ్ల సాధన కోసం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం చేపట్టే ఉద్యమాలు,నిరసన కార్యక్రమాల్లో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వ్యకాస నాయకులు పాసిని నాగేశ్వరరావు,అన్నవరపు కృష్ణ,ముండ్ల ఏకాంబరం,కర్కపల్లి రాయమల్లు తదితరులు పాల్గొన్నారు.

# గాదెపాడులో ఉచిత ఆరోగ్య శిబిరం



### ⏭ ప్రజలకు షుగర్, బీపీ పరీక్షలు

**టీ మీడియా,జూలై15,సింగరేణి(గాదెపాడు):** ఇల్లందు ప్రాంత పరిధిలోని ద గాడ్ మదర్ తెరిసా ఫౌండేషన్ ఎన్జీవో సహకారంతో బుధవారం గాదెపాడు గ్రామపంచాయతీలో ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించారు.గ్రామ సర్పంచ్ భూక్యా రంజిత్ కుమార్ చొరవతో ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో గ్రామ ప్రజలకు రక్త నమూనాలు సేకరించి షుగర్ పరీక్షలు,బీపీ పరీక్షలు నిర్వహించారు.

ఈ సందర్భంగా సర్పంచ్ రంజిత్ కుమార్ మాట్లాడుతూ,గ్రామ ప్రజలు ఆరోగ్యంపై ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలనే ఉద్దేశంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గాదెపాడు గ్రామంలోని 1, 2, 3, 4, 5 వార్డులకు చెందిన ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ రక్త నమూనాలను అందజేశారు.శిబిరంలో సేకరించిన రక్త నమూనాల నివేదికలను త్వరలో పరిశీలించి,పరీక్షల్లో షుగర్ లేదా బీపీ ఉన్నట్లు తేలిన వారికి అవసరమైన మందులను ఉచితంగా అందజేస్తామని ద గాడ్ మదర్ తెరిసా ఫౌండేషన్ ప్రతినిధులు తెలిపారు.

గ్రామంలో ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ఇలాంటి సేవా కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్జీవో ప్రతినిధులను సర్పంచ్ భూక్యా రంజిత్ కుమార్ అభినందించి,భవిష్యత్తులో కూడా ప్రజలకు ఉపయోగపడే ఆరోగ్య సేవలను కొనసాగించాలని కోరారు.

# ప్రత్యామ్నాయ పంటలు

## నీటి కుంటల నిర్మాణంపై రైతుల్లో అవగాహన



**టి మీడియా, జులై15, కూసుమంచి:** వర్షాభావ పరిస్థితుల్లో సాగు చేయవలసిన ప్రత్యాన్మాయ పంటలు, ఖర్చు, రైతు పొందు రాబడి, వర్షపు నీటిని నిల్వ ఉంచేందుకు కుంటల నిర్మాణంపై వ్యవసాయ శాఖ రైతులో తగు ఆవగాహన కల్పించే చర్యలు చేపట్టింది. ఈ మేరకు కూసుమంచి మండలంలోని తురక గూడెం గ్రామ రైతుల్లో బుధవారం ఆవగాహన సదస్సు నిర్వహిస్తూ మండల వ్యవసాయ అధికారిని రామడుగు వాణి మాట్లాడుతూ, ప్రస్తుత వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులు నీటి లభ్యతను అంచనా వేసుకుని పంటల సాగును ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని సూచించారు. అధిక నీటి అవసరం ఉన్న వరి పంటకు బదులుగా తక్కువ నీటితో సాగు చేయగల ప్రత్యామ్నాయ పంటలయిన పెసర, కంది ,జొన్న ,ఆముదం వంటి పంటలను సాగు చేయడం ద్వారా పెట్టుబడి వ్యయం తగ్గడంతో పాటు నష్టాలను నివారించవచ్చని వివరించారు. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపిక చేసుకోవడం వల్ల దిగుబడులు మెరుగుపడటంతో పాటు రైతుల ఆదాయం కూడా స్థిరంగా ఉంటుందని తెలిపారు. రైతులకు 100 శాతం రాయితీతో వ్యవసాయ నీటి కుంటలు (ఫార్మ్ పాండ్లు) నిర్మించుకునే అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ నీటి కుంటలు 20 ఐ 20 ఐ 3 మీటర్లు, 12 ఐ 12 ఐ 2.5 మీటర్లు, 8 ఐ 8 ఐ 2.5 మీటర్ల పరిమాణాల్లో నిర్మించబడతాయని వివరించారు. వర్షాకాలంలో కురిసే వర్షపు నీటిని నిల్వ చేసి అవసరమైన సమయంలో పంటలకు వినియోగించుకోవడానికి ఈ నీటి కుంటలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. భూగర్భ జలాల మట్టం పెరగడం, పంటలకు రక్షణాత్మక నీటిపారుదల అందించడం, కరువు పరిస్థితులను ఎదుర్కొనే సామర్థ్యం పెరగడం, చేపల పెంపకం వంటి అనుబంధ సాగుకు కుంటలు దోహదపడతాయని రైతులకు వివరించారు. అర్హత కలిగిన రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వ్యవసాయ భూముల్లో నీటి కుంటలను నిర్మించుకోవాలని ఏ ఓ వాణి రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో తురకగూడెం గ్రామ సర్పంచ్, వ్యవసాయ విస్తరణాధికారి జానీ ,గ్రామ రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన సర్పంచ్ టోనీ



**టీ మీడియా, జూలై15, సింగరేణి(కారేపల్లి):** సింగరేణి మండలానికి చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్)చెక్కులను వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ చొరవతో మంజూరైన నేపథ్యంలో సింగరేణి గ్రామ సర్పంచ్ మేదరి వీర ప్రతాప్ (టోనీ), కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తోటకూర రాంబాబు ఆధ్వర్యంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మేదరి వీర ప్రతాప్ (టోనీ) మాట్లాడుతూ, ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న నిరుపేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం,సంక్షేమమే తమ లక్ష్యమని,భవిష్యత్తులో కూడా ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సురేందర్ మానిటర్, షఫీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇతర రాష్ట్రాల వ్యక్తులపై ప్రత్యేక తనిఖీలు



**⏭ అంతర్రాష్ట్ర నేరస్థుల కదలికలపై నిఘా ఉంచాం**

**⏭ సీఐ వడ్డేపల్లి మురళీ**

**టీ.మీడియా,జూలై15, ముదిగొండ :** ఖమ్మం జిల్లా పోలీసు కమిషనర్, రూరల్ సబ్ డివిజన్ ఏసీపీ ఆదేశాల మేరకు ముదిగొండ మండలంలోని ఇండస్ట్రియల్ ఏరియాలో బుధవారం స్థానిక సీఐ వడ్డేపల్లి మురళీ ఆధ్వర్యంలో తమ సిబ్బందితో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన కార్మికులు, ఉద్యోగులు, అనుమానితుల వివరాలను సేకరించి వారి గుర్తింపు కార్డులను పరిశీలించారు. అంతర్రాష్ట్ర నేరస్థుల కదలికలపై నిఘా ఉంచడం, చట్టవ్యతిరేక కార్యకలాపాలను అరికట్టడం, మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలను నిరోధించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని పోలీసులు తెలిపారు. పరిశ్రమల యాజమాన్యాలు కార్మికుల పూర్తి వివరాలు నమోదు చేయాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ కోసం ఇటువంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ అశోక్, ఏఎస్ఐ ఖాలిక్, హెడ్ కానిస్టేబుల్ మదార్ సాహెబ్, పోలీస్ కానిస్టేబుళ్లు శ్రీను, సాయిలు పాల్గొన్నారు.

# అమెరికాలో రోడ్డు ప్రమాదం

**⏭ వినుకొండ యువతి దుర్మరణం**

**టీ మీడియా,జూలై15,వినుకొండ:** ఎన్నో కలలతో అగ్రరాజ్యంలో చదువు కోసం వెళ్లిన యువతి జీవితం కారు ప్రమాదంలో ఛిద్రమైపోయింది. బాగా చదువుకుని మంచి కొలువు సాధించి తల్లిదండ్రుల కళ్లల్లో సంతోషం చూడాలనుకున్నా ఆమె మృతి కన్నవారికి కడుపుకోతనే మిగిల్చింది. దేశం కాని దేశంలో ఆమె మరణం కుటుంబ సభ్యుల్లో మరింత ఆవేదన మిగిల్చింది. అమెరికాలోని న్యూజెర్సీలో జరిగిన రోడ్డు ప్రమాదంలో పల్నాడు జిల్లా వినుకొండ మండలం ఉమ్మడివరం గ్రామానికి చెందిన మక్కెన ప్రసన్న (27) మృతి చెందారు.



**కారు ప్రమాదం – అక్కడికక్కడే మృతి**

రైతు కుటుంబానికి చెందిన మక్కెన వెంకటేశ్వర్లు, గోవిందమ్మ దంపతులకు ముగ్గురు సంతానం. వారిలో పెద్ద కుమార్తె ప్రసన్న 2022లో ఉన్నత విద్య కోసం అమెరికా వెళ్లారు. అక్కడే ఎంఎస్ పూర్తి చేసి ఉద్యోగ ప్రయత్నాలు చేస్తున్నారు. మంగళవారం ప్రసన్న తన ముగ్గురు స్నేహితులతో కలిసి కారులో ఓ కార్యక్రమానికి వెళ్లి తిరిగి వస్తుండగా వాహనం అదుపు తప్పి చెట్టును ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ప్రసన్న అక్కడికక్కడే మృతి చెందగా, ఆమె స్నేహితులకు గాయాలయ్యాయి.

**శోకసంద్రంలో తల్లిదండ్రుల**

పెద్ద కుమార్తె మరణ వార్త విన్న వెంకటేశ్వర్లు కుటుంబం కన్నీరుమున్నీరుగా విలపిస్తోంది. దీంతో ఉమ్మడివరం గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. ఈ విషయం తెలుసుకున్న ఏపీ ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు మృతురాలి తండ్రికి ఫోన్ చేసి వివరాలు తెలుసుకున్నారు. మృతదేహాన్ని వీలైనంత త్వరగా స్వగ్రామానికి తీసుకువచ్చేందుకు సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ప్రసన్న భౌతికకాయాన్ని వీలైనంత త్వరగా భారత్‌కు తీసుకురావాలని కుటుంబ సభ్యులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఉన్నత చదువులు, ఉజ్వల భవిష్యత్తే లక్ష్యంగా ఏటా వేలాది మంది భారతీయ యువత విదేశీ బాట పడుతున్నారు. సొంత ఊరిని, కన్నవారిని వదిలి బంగారు కలలతో విదేశాలకు పయనమవుతున్నారు. ఈ క్రమంలో కొందరు అనుకున్న లక్ష్యాలను సాధించి విజయ శిఖరాలను అధిరోహిస్తున్నారు. మరికొందరు మాత్రం ప్రమాదాల బారిన పడి అర్ధాంతరంగా తనువు చాలిస్తున్నారు.

# కారుకు అడ్డమొచ్చారని యూటర్న్ తీసుకుని మరీ

## కారుతో తొక్కించి తండ్రిని చంపిన ఉన్మాది!



**టి మీడియా, జూలై 15 , సంగారెడ్డి :** రోడ్డుపై నిలబడ్డారనే ఒక చిన్న వివాదం, ఒకరి ప్రాణం తీసేవరకు వెళ్లింది. కారుకు అడ్డంగా ఉన్నావంటూ మొదలైన వాగ్వాదం.. చివరకు దారుణ హత్యకు దారితీసింది. పగతో రగిలిపోయిన ఓ ఉన్మాది, యూటర్న్ తీసుకుని మరీ కారుతో తండ్రీ కొడుకులను తొక్కించాడు. ఈ దారుణ ఘటనలో తండ్రి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, కుమారుడు తృటిలో ప్రాణాలతో బయటపడ్డాడు. సంగారెడ్డి జిల్లా కంది మండల కేంద్రంలో చోటుచేసుకున్న ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.కంది మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీలో అర్ధరాత్రి వేళ ఈ రక్తపాతం సృష్టించారు. ఆంజనేయులు అనే వ్యక్తి రాత్రి సమయంలో కారులో వెళ్తుండగా, స్థానికంగా ఉండే రమేష్ కుమారుడు శ్రవణ్ తో కలిసి రోడ్డుపై నిలబడి ఉన్నాడు. “రోడ్డుపై అడ్డంగా ఉంటే కారు ఎలా వెళ్తుంది?” అంటూ ఆంజనేయులు శ్రవణ్‌తో గొడవకు దిగాడు. ఇద్దరి మధ్య మాట మాట పెరిగి వివాదం పెద్దదవుతుండటంతో, శ్రవణ్ తండ్రి రమేష్ అక్కడికి చేరుకున్నాడు. గొడవను సద్దుమణి గించేందుకు, ఆంజనేయులుకు నచ్చజెప్పేందుకు రమేష్ తీవ్రంగా ప్రయత్నించాడు. కానీ, అప్పటికే తీవ్ర ఆగ్రహంతో ఊగిపోతున్న ఆంజనేయులు.. రమేష్ మాటలను పట్టించుకోలేదు. అక్కడి నుంచి కారును ముందుకు తీసుకెళ్లిన అతడు, మనసులో పగ పెంచుకున్నాడు. క్షణాల వ్యవధిలోనే కారును యూటర్న్ తీసుకుని, నేరుగా రమేష్, శ్రవణ్‌లపైకి వేగంగా దూసుకొచ్చాడు. కారు వేగాన్ని గమనించిన శ్రవణ్ చాకచక్యంగా పక్కకు తప్పించుకుని ప్రాణాలు కాపాడుకోగా, తండ్రి రమేష్‌ను కారు బలంగా ఢీకొట్టింది.

# ముద్రగడకు తుది వీడ్కోలు

**టిమీడియా, జూలై 15, అమరావతి బ్యూరో :** కాకినాడ జిల్లా కిర్లంపూడిలో కాపు ఉద్యమ నేత, మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం అంత్యక్రియలు ముగిశాయి. అభిమానులు, అనుచరులు, రాజకీయ నాయకుల సమక్షంలో అంతిమయాత్ర సాగింది. ఆయన సొంత ఇంటి ఆవరణలో ముద్రగడ పార్థివదేహానికి అంతిమ సంస్కారాలు నిర్వహించారు. ముద్రగడ పద్మనాభం చివరి చూపు కోసం అభిమానులు, అనుచరులు, రాజకీయ నాయకులు భారీగా తరలివచ్చారు.

